Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 171 | Saturday : 14.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :171 | శనివారం 14 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774



ఏదైనా ఒక ఇంటర్నేషన్ స్కూల్‌లో ట్యూషన్ ఫీజు ఏడాదికి ఒకరికి రూ.7 నుండి 8 లక్షల మధ్య ఉందని, ఇక యూనిఫారాలు, పుస్తకాలు, ప్రైవేట్ ట్యూషన్లు, చదువుకు సంబంధించిన ఇతర ఖర్చులన్నీ కలిపితే %-% సంవత్సరానికి మరో రూ. 2 నుండి 4 లక్షల వరకు అవుతుందని అంకుర్ ఝువేరీ పేర్కొన్నారు. ఒక విద్యా సంవత్సరానికి మొత్తం ఖర్చు దాదాపుగా రూ.12 లక్షలు అవుతోందని చెప్పారు. ఝువేరీ మరికొన్ని ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ రూ.12 లక్షలకు అదనంగా కోచింగ్ /పాఠ్యేతర కార్యకలాపాలు, దుస్తులు, పుట్టినరోజు పార్టీలు, హాలిడే ఖర్చులు మొదలైనవి కూడా నెలకు రూ.8000%-%10,000 (ఏడాదికి రూ.1 లక్ష) చొప్పున కలిపితే, మొత్తం వార్షిక వ్యయం రూ.13 లక్షలు అవుతుందని తన పోస్టులో అంచనా కట్టారు.

# పిల్లల పెంపకం.. చాలా కాస్ట్లీ

- నగరాలూ పట్టణాల్లో పెరిగిన వ్యయం
- ఒకరి కోసమే ఏడాదికి రూ.13 లక్షలు
- చదువుకు కనీసం రూ.8 లక్షలు.. మిగతా ఖర్చులు రూ.5 లక్షలు
- బడులు తెరిచేవేళ చర్చకు తెరలేపిన లింక్డ్ఇన్ పోస్టు

## 'ఒకరికి ఏడాదికి రు.13 లక్షలు'

ఏదైనా ఒక ఇంటర్నేషన్ స్కూల్‌లో ట్యూషన్ ఫీజు ఏడాదికి ఒకరికి రూ.7 నుండి 8 లక్షల మధ్య ఉందని, ఇక యూనిఫారాలు, పుస్తకాలు, ప్రైవేట్ ట్యూషన్లు, చదువుకు సంబంధించిన ఇతర ఖర్చులన్నీ కలిపితే %-% సంవత్సరానికి మరో రూ. 2 నుండి 4 లక్షల వరకు అవుతుందని అంకుర్ ఝువేరీ పేర్కొన్నారు. ఒక విద్యా సంవత్సరానికి మొత్తం ఖర్చు దాదాపుగా రూ.12 లక్షలు అవుతోందని చెప్పారు. ఝువేరీ మరికొన్ని ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ రూ.12 లక్షలకు అదనంగా కోచింగ్ / పాఠ్యేతర కార్యకలాపాలు, దుస్తులు, పుట్టినరోజు పార్టీలు, హాలిడే ఖర్చులు మొదలైనవి కూడా నెలకు రూ.8000%-%10,000 (ఏడాదికి రూ.1 లక్ష) చొప్పున కలిపితే, మొత్తం వార్షిక వ్యయం రూ.13 లక్షలు అవుతుందని తన పోస్టులో అంచనా కట్టారు. ఈ లెక్కలన్నీ కూడా తన పైపై అంచనాలు మాత్రమే అని అంగీకరిస్తూ, 'నేనింకా ఏమైనా మిస్ అయ్యానేమో తల్లిదండ్రులు చెప్పాలి' అని ఝువేరీ నెటిజనుల అభిప్రాయాన్ని కోరారు. తన పోస్టుపై వ్యతిరేకత వ్యక్తం అవుతుందేమోనని భావించిన ఝువేరీ, - మిగతా3లో



## మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి

- తెలంగాణ అన్ స్టాపబుల్... ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్
- రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రండి
- ప్రతి భాగస్వామ్యం లావాదేవీ కాదు... అది ఒక మార్పు
- 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్

దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ 2025'ను - మిగతా3లో

## ప్రజల్లోకి వెళ్లండి

- అమలు చేసిన ప్రతి హామీని వివరించండి
- మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- "అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి

ఈనెల 23 నుంచి పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లి.. అమలు చేసిన ప్రతి హామీని వివరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. "అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలం కాకూడదు. పార్టీ సంస్థాగత కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి. యోగాంధ్ర ప్రభుత్వం కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం - మిగతా3లో



## అందుకే నాకు మంటలు అంటుకోలేదు

- విమాన ప్రమాద మృత్యుంజయుడు విశ్వాస్
- "నేను విమానం నుంచి దూకలేదు
- టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది
- నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా



ఎయిరిండియా పెను విషాదం..

## డీజీసీఏ కీలక నిర్ణయం

- తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలి
- ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలి



## పరిస్థితి చేయిదాటకముందే ఒప్పందానికి రండి..

- దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదు
- తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నాం
- ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు


## పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తమం సీఆర్పీఎఫ్



- సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలు సేవలను మరువలేం
- ఉగ్రవాద మావోయిస్టుల నిర్మూలనలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం
- అత్యాధునిక ఆయుధాలను అందిస్తాం.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.
- జంషేడ్ పూర్ లో సీఆర్పీఎఫ్ నూతన భవనాలను ప్రారంభించిన బండి సంజయ్

చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్

జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని ఉగ్రవాదం, వేర్పాటువాదం ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదంతోపాటు మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ బలగాలు చూపుతున్న తెగువ అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో - మిగతా3లో



## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం

- సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది
- బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం"
- రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

- సోమవారం పొద్దున్నే రండి
- ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో ఓ సారి ఈడీ ఎదుట కూడా హాజరయ్యారు.
- చాలా కాలం తర్వాత గత నెలలో నోటీసులు ఇచ్చారు.



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్

ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. ఇంతకు ముందుఓ సారి నోటీసులు జారీ చేసినా.. తాను విదేశీ పర్యటనకు వెళుతున్నానని రాలేనని.. వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని చెప్పారు. ఆ మేరకు ఏసీబీ అధికారులు ఇప్పుడు నోటీసులు జారీ - మిగతా3లో

# విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13:** అన్నమయ్య జిల్లా,పీలేరు తల్లికి వందనం పథకం పేరుతో కూటమి ప్రభుత్వం తల్లులను మోసం చేస్తోంది అని అదేవిధం గా విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ స్థానిక పీలేరులో ఆయన నివాసం నందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపా రు. ఈ సందర్భంగా మద్దెల. అమృత్ తేజ మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చూస్తుంటే కూటమి ప్రభుత్వం కాస్త కోతల ప్రభుత్వంగా మారిందనీ తల్లికి వందనం అమలలో తేటతెల్లమైంది అని అన్నారు. కూటమి ప్రభుత్వ హామీలు చూస్తే కోటలు దాటాయి అమలులో మాత్రం గడపలు దాటలేకపోతున్నాయి అని ఎద్దేవాచేశారు. ఎన్నికల సమయం లో నీకు 15 వేలు నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ నాడు ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి నేడు 13వేలతో సరిపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది అని తెలియజేశారు. ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు జమ చేస్తా నని చెప్పి తల్లులను వంచనకు గురి చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని పాఠశాలలో చదివే విద్యార్థులు సంఖ్యను యూడైస్ కోడ్ రూపంలో రాష్ట్రాల వారీగా పాఠశాల విద్యార్థుల సంఖ్యను అధికారికంగా మెయింటైన్ చేయడం జరుగుతుందని, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య 87 లక్షల 41 వేల 885 అని వెబ్ సైట్ గణాంకాలు చెబుతున్నాయనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 67 లక్షల 27 వేల 164 అని ప్రకటన చేసి వారికి కేవలం 8,745 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూడైస్ కోడ్ చూపుతున్న అధికారిక లెక్కల ప్రకారం చూస్తే రాష్ట్రంలో ఇంకా 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకా రం 87 లక్షల 41 వేల 885 విద్యార్థులకు కేటాయించాల్సిన 13112 కోట్ల రూపాయలు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు లెక్కల వల్ల అర్హత ఉండి కూడా అర్హతను కోల్పోతున్న మిగిలిన 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఎన్.ఎస్.యూ.ఐ తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చీకట పల్లి. సాయి సంపత్ కుమార్, నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు - బెంగళూరు రహదారిలో

# ఘోర రోడ్డుప్రమాదం.. ఆరుగురు మృతి..

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13:** చిత్తూరు, బెంగళూరు జాతీయ రహదారిలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**విజయవాడలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ :**
గంగాధర నెల్లూరు తెలుగుదేశంపార్టీ నాయకుల ద్వారా దుర్ఘటనకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్నారు. మరీ ముఖ్యంగా జీడి నెల్లూరు నియోజకవర్గానికి చెందిన తెలుగు తమ్ముళ్లు మృత్యువాత పడటం పట్ల ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమన్నారు. ఈ ఘటనలో వెదురుకుప్పం మండలం, ఆళ్లమడుగు చెందిన టీడీపీ నాయకులు కేశవులు రెడ్డి, ఎస్ఆర్ పురం మండలం, పుల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమేష్ కుమార్తె, బి.టెక్ చదువుతున్న తులసి మృతిచెందడం దురదృష్టకరమన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ...,గాయాలపాలైన వారికి అత్యవసర సేవలు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం.., పార్టీ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

## కన్నుల పండుగల విజయ వినాయక స్వామి కళ్యాణ మహోత్సవం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 13:** విజయ వినాయకస్వామి కళ్యాణోత్సవం ఘనంగానిర్వహించారు. మండలంలోని ఆమెని గుంటపంచాయతీ సింగిరిగుంటలో గల విజయ వినాయకస్వామి ఆల యంలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే భక్తుల సమక్షంలో ప్రధానకలశ స్థాపన పంచకలిసస్థాపన పుణ్యవహచనము, వాస్తుపూజ నవ గ్రహారాధన అష్టదిక్పాలక పూజ ప్రధాన మహాగణపతి హెూమం నవగ్రహహెూమం శాంతిహెూమం మహాపూర్ణాహుతి కావించారు. మధ్యాహ్నం నుంచి అభిజిత్ లగ్నం నందు సిద్ధిబుద్ధి సమేతవిజయవినాయక స్వామి వారికి కల్యాణోత్సవాన్ని వేదపం డితుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి పంచహారతము తీర్థప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం సిద్ధిబుద్ధి సమేత విజయ వినాయకస్వామి వారిని అత్యంత వైభవంగా అలంకరించి పుష్పపల్లకిలో సింగిరిగుంటగ్రామం నందు ఊరేగించారు. నిర్వాహకులు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 13:** శక్తిక్షేత్రం బోయకొండగంగమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం రాహుకాల అభిషే కాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే వేదపండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. రాహుకాల సమయంలో అభిషేకంతో పాటు గంగమ్మను వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులను దివ్య దర్శనానికి క్యూలైన్ల ద్వారా పంపించారు. వీరితో పాటు రాహుకాలఅభిషేకములో దంపతులు పాల్గొన్నారు. అనంతరం పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు ఉచితఅన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## స్కూటర్ను ఢీకొన్న కారు : వృద్ధుడికి గాయాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్13:** స్కూటర్ను కారు ఢీకొనడంతో వృద్ధుడు గాయపడిన సంఘటన శుక్రవారం చౌడే పల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు... చౌడేపల్లి తిరుపతి ప్రధాన రహదారిలో తిరుపతి వైపు వెళుతున్న టు వీలర్‌ను ఇటుగా వస్తున్న కారు ఆమెని గుంట వద్ద ఢీకొన్నది.ఈ ప్రమాదంలో చౌడేపల్లి మండలం సెట్టిపేట పంచాయతీ మేకల చిన్నిపలికి చెందిన, అగిస్తప్ప 70కు బలమైన గాయాలయ్యాయి గాయపడ్డ అతన్ని స్థానికులు చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 108 సేవల ద్వారా పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అగిస్తప్పకు ఎడమ చేయి రెండు చోట్ల విరిగింది.

## గాయపడిన వారిని పరామర్శించి తెలుగుదేశం నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్13:** డాక్టర్ వివిఎం థామస్ ఆదేశాల మేరకు గతరాత్రి జరిగినరోడ్డు ప్రమాదంలో మరణించిన గాయపడిన వారిని దగ్గరుండి పర్యవేక్షించాల్సిందిగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు హరీష్ యాదవ్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి దామోదర్ రెడ్డి గాయపడిన వారిని పరామర్శించి ఎమ్మెల్యేతో వీడియో కాల్‌లో మాట్లాడించడం జరిగింది. డాక్టర్లకు గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది.అదేవిధంగా రెవెన్యూ సిబ్బందిని పోలీస్సిబ్బందిని ఆర్టీసీసిబ్బందిని వెళ్లి దగ్గరుండి, పర్యవేక్షించాల్సిందిగా ఎమ్మెల్యే ఆదేశాలు జారీచేయడంతో రెవెన్యూ పోలీస్ ఆర్టీసీసిబ్బంది. దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.ఈ రోడ్డు ప్రమాదంలో 8 మంది మరణించారు. మరో 11 మంది హొస్కోట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు

## పశువుల నీళ్ల తొట్టెలు స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు




**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13:** చిత్తూరుజిల్లా వెదురు కుప్పంమండలం పెరుమాళ్ళపల్లి పంచాయితీలో పశువుల నీళ్ల తొట్టెలు, స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించడం జరిగినది. అధికారులు ఎన్ ఆర్ జి ఎస్ జె ఈ మునిరత్నం, ఫీల్డ్ అసిస్టెంట్ వాసు పర్యవేక్షించడం జరిగినది. జిల్లాలో ఎక్కడ లేని విధంగా నిర్మించినందుకు స్థానిక సర్పంచిని అభినందించడం జరిగినది, స్థానిక పశువుల రైతులందరూ కూడా ప్రభుత్వము ఇటువంటి పథకాలు పెట్టి రైతులకు ఉపయోగపడేగా చేసినందుకు అభినందించడం జరిగినది.

## శ్రీసిటీ-నాఫ్ ఇండియా పరిశ్రమకు 'గ్రీన్' గుర్తింపు గ్రీన్‌కో సమ్మిట్ 2025 కార్యక్రమంలో అవార్డు బహుకరణ




**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 13:** శ్రీసిటీలోని నాఫ్ ఇండియా పరిశ్రమకు ప్రతిష్టాత్మక 'గ్రీన్' (పర్యావరణ హిత సంస్థ) గుర్తింపు దక్కింది. ఈ నెల 12న హైదరాబాద్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండి యన్ ఇండస్ట్రీ (సీఐఐ) నిర్వహించిన 'గ్రీన్‌కో సమ్మిట్ 2025' కార్యక్రమంలో ఈ అవార్డునునాఫ్ ఇండియాకు అందచేశారు. 12,13 వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన, ఈ అంతర్జాతీయ సదస్సులో నికర-సున్నా పరివర్తన, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, సుస్థిర అభివృద్ధి, ఎఐ తదితర రంగాలకు సంబందించిన అంత ర్జాతీయ నిపుణులు,పరిశ్రమప్రముఖులు, విధాననిర్ణేతలు, ఆవిష్కర్తలుపాల్గొన్నారు. ప్రపంచవ్యాప్త మార్గదర్శకాలకు అనుగుణంగా సి ఐఐఅభివృద్ధి చేసిన గ్రీన్‌కో రేటింగ్ వ్యవస్థ ద్వారా వివిధ సంస్థల పర్యావరణ పనితీరును అంచనా వేస్తుంది.సహజ వనరుల సమర్థవంత మైన వినియోగం, కాలుష్య తగ్గింపు, స్థిర మైన పద్ధతులను ప్రోత్సహిస్తుంది. ఈ మేరకు గుర్తింపు పొందిన నాఫ్ ఇండియా, గ్రీన్ తయారీ, పర్యావరణ నిర్వహణలో తన నిబద్ధతను చాటుకుంది. తక్కువ- కార్బన్ ఉత్పత్తిపద్ధతులను వినియోగించి నాణ్యమైన నిర్మాణ సామగ్రి వినియోగంతో పాటు శక్తినీటిని సమర్థవంతంగా కంపెనీ ఉపయోగించింది. దేశంలో పర్యావరణ స్పృహతో కూడిన మౌళిక సదుపా యాల కల్పనకు ఇది అద్దంపడుతోంది. నాఫ్బృందాన్ని అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రసన్నా రెడ్డి, ఈ గుర్తింపు శ్రీసిటీకి గర్వకారణం అంటూ తన సందేశంలో పేర్కొన్నారు. తాము ప్రోత్సహించే సుస్థిర పారిశ్రామిక అభివృద్ధి స్ఫూర్తిని ఇది ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. గ్రీన్ తయారీకి కొత్త ప్రమాణాలను పాటించడంలో ఇతరసంస్థలకు నాఫ్ ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.

## వి కోట మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్.



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13:** వీకోట మండలములో మండల డెవలప్మెంట్ అధికారికార్యాలయంలో వీకోట మండల ఎంపీపీ కే యువ రాజ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చిత్తూరుజిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు (వాసు) హాజరై ప్రసంగించినారు. నేటి సమావేశంలో భాగంగా మండలంలోని ప్రధానాంశాలైన త్రాగు సాగునీరు వ్యవసాయం వైద్య ఆరోగ్య ఉపాధి గృహ నిర్మాణాలు డ్వాక్రా రెవెన్యూ విభాగం పంచాయతీరాజ్ సమక్షేమం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ,తదితర అంశాలు, ప్రస్తుత పరిస్థితులపై ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో మండల ఎంపీపీ కే యువరాజ్‌తో పాటు వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి, గౌస్ మండల విద్యాశాఖ అధికారి మండల డెవలప్మెంట్ అధికారి తో పాటు మండలంలోని వివిధ శాఖలఅధికారులు మండల ఎంపిటిసిలు,సర్పంచులు,వార్డ్ మెంబర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన డాక్టర్.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్ ..



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 13:** వీకోటమండలం గాండ్లపల్లి గ్రామానికి చెందిన ఏమండీ చారిటబుల్‌ట్రస్ట్ అధినేత ఎండి హెచ్ పవన్ కళ్యాణ్ శుక్రవారం రోజు ఆంధ్రప్రదేశ్ వడ్డెర వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన మల్లె ఈశ్వర్‌రావు వడ్డెరను శుక్రవారం రోజున గుంటూరు కార్పొరేషన్ ఆఫీస్ నందు చిత్తూరు జిల్లా వడ్డెర యువనాయ కుడు డాక్టర్.యం.డి .హెచ్.పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల వడ్డెర కులస్తుల అభివృద్ధిలో భాగంగా వడ్డెరజాతినియస్. టి జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేషన్ ద్వారా వడ్డెర జాతి అభివృద్ధికి సహకరిస్తూ సామాజిక ఆర్థిక రాజకీయ పరిపుష్టిని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. చైర్మన్ ఈశ్వరయ్య సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వడ్డెర జాతికి అన్ని రకాలుగా మంచి చేస్తుందని, ఎన్నికల సమయంలో వడ్డెర జాతికి కూటమి పార్టీలు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని తెలియజేసారు.

## రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎం.డి. ఫరూక్‌ని కలిసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13:** అమరావతి సచివాలయంలోని 3వ భవనంలో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎం.డి. ఫరూక్‌ని రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు మంత్రుల మధ్య పరస్పర అభినందనలు, శాఖల అభివృద్ధి పై చర్చలు జరిగాయి. రాష్ట్ర అభివృద్ధికి పరస్పర సహకారంతో కలిసిపని చేయాలనే సంకల్పాన్ని వారువ్యక్తం చేశారు.రాయ చోటి నూతన షాది ఖానా నిర్మాణంకొరకు, పాత ఈద్గా నందు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఇదివరకే బోర్ వేయించి మోటర్ బిగించి నీటి సౌకర్యం కల్పించడం జరిగింది. ప్రహరీగోడ నిర్మాణం కొరకు కూడా మైనార్టీ శాఖ మాత్యులు ఎన్ఎండి ఫరూక్‌తో చర్చించడం జరిగింది. దీనిపై మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ వెంటనే స్పందించారు. మంత్రి వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పంపరిశీలకులు తెలుగు దేశంపార్టీ సీనియర్నాయకుడుగాజుల ఖాదర్బాషా పాల్గొన్నారు.

# మాజీ సీఎంకు ఘన నివాళి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13:** అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన మాజీ సీఎం విజయ్‌రూపానికి కుప్పం లో బిజెపి నేతలు ఘన నివాళులర్పించారు. ఘోర విమాన ప్రమాదంలో మాజీ సీఎంతో పాటు ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించినట్లు బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసీ నాథ్ మండల ప్రధాన కార్యదర్శి ఇంద్ర శ్రీధర్ అర్బన్ పదాల కార్యదర్శి శ్రీ హరి పేర్కొన్నారు. మాజీ సీఎం విజయ్ రూపాని చిత్రపటానికి నివాళి అర్పించారు

## ఆన్లైన్ శిక్షణా తరగతులతో జర్నలిజం కోర్సులు

### సి ఆర్ ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటికి నిమ్మరాజు వినతి



**విజయవాడ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 13:** భవిష్యత్తు జీవనోపాధి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆన్లైన్ శిక్షణా తరగతులతో జర్నలిస్టులకు జర్నలిజం సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించాలని సిఆర్ ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌ను శుక్రవారం కలిసిన సీనియర్ జర్నలిస్టు, ఉమ్మడి రాష్ట్ర అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యం లో జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహించామని ఆపై తొలి చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రెస్ అకాడ మీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం ప్రారంభించామని నిమ్మరాజు తెలిపారు. ఈ తరగతులలో అందించిన సర్టిఫికెట్ల వలన ఆశించినంత ప్రయోజనం కన్పించలేదన్నారు.సెల్ఫోన్ వ్యవస్థ వలన ఏ ఒక్కరు ప్రసంగాలపట్ల దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారని అన్నారు.అసెంబ్లీ తరహాలో తరగతి గది వెలుపల సెల్ఫోన్లను సేకరించడం మంచిదన్నారు.30 ఏళ్ల క్రితం గుంటూరులో సురేష్, తను కలిసి పనిచేసిన స్మృతులను నిమ్మరాజు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13:** కుప్పం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోని జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేలు, యూనిట్ ఇంచార్జ్ మణి, 12 వ వార్డు ఇంచార్జ్ రవి, ఇర్ఫాన్, మతీన్, బసవ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు



బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి.. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మరోసారి లక్ష దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితితో పాటు అమెరికా చైనా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక బంగారానికి మన భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానముంది. జూన్ 13న దేశీయంగా తులం బంగారం ధర 99,290 రూపాయల వద్ద ట్రేడవుతోంది. మరో పక్క వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,440 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,160 రూపాయల వద్ద కొనసాగుతుంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.

### టీఎంసీకి ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల విరాళం



విశాఖపట్నంలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) శంకు స్థాపన చేశాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ)లో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయనున్నాయి. దీని కోసం ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మెమోరియల్ సెంటర్ (ముంబయి) డైరెక్టర్ సుదీప్ గుప్తా సమక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2027 నాటికి పూర్తి కానున్న ఈ ఎనిమిది అంతస్తుల భవనం ఏడాదికి 3,000 మంది రోగులకు సేవలను అందించనుంది. ప్రస్తుత హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సి ఏడాదికి 6,200 రోగులకు సేవలందిస్తోంది. కొత్త బ్లాక్‌లో 555 పడకలు ఉంటాయని సందీప్ బాత్రా తెలిపారు. విశాఖ, నవీ ముంబయి, న్యూ చండీగఢ్‌లో కొత్తగా మూడు టీఎంసీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తొలుత రూ.1200 కోట్ల విరాళం ఇవ్వాలని యోచించామని.. ప్రస్తుతం పెరిగిన అవసరాల రీత్య రూ.1,800 కోట్లకు పెంచుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

## తల్లికి వందనం పై వైకాపా

# బులుగు విషం కక్కుతున్నది.

**ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే కడుపు మంటతో వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారు.**

**రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు.**

**గాజుల ఖాదర్బాషా**
**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**
**కుప్పం పరిశీలకులు**

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 13**



వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే అప్పుడు రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.శుక్రవారంనాడు ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ?జగన్ పాలనలో 42లక్షలమందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం ఇప్పు డు 67.27లక్షలమంది విద్యార్థులకు తల్లి కి వందనం ఇస్తుంది.కుటుంబంలో ఒక్క రికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధిం పులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు."కేజి నుంచి పీజీ వరకు ఉచితవిద్యను అందిస్తాను.. ఎంత వరకు చదవుకుంటే అంతవరకుచదివిస్తా ను. మేనమామగా చెబుతున్నాను" అని మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చందిన 12 లక్షలమంది విద్యా ర్థుల భవిష్యత్తు నాశనం చేసింది. మీరు జగన్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్క రికరూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ జగన్ రెడ్డి ప్రచారం చేయలేదా?అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ మాయమాటలు చెప్పలేదా, పారదర్శకతకు పెద్దపీటవేసూ అర్హత ఉన్న ప్రతివిద్యార్థి కీ లబ్ది చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తు న్నారని చెప్పారు.ప్రతి విద్యార్థి చదువు కునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/సంరక్షకునిఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం. జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని చెప్పారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. ఇప్పుడు కూటమిప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తూ విద్యార్థుల భవి ష్యత్తుకు బంగారుబాటలు వేస్తుంది. అని తెలియజేశారు.రూ.2 వేలు లోకేష్ బాబు కొట్టేశారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచా రం పై జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని చెప్పారు. విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్డులు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్ననీఛ చరిత్ర వైకాపాది.గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు,వారితల్లిదండ్రులు వేచి చూసేవారు. నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లులఖాతాల్లోకి నగదుజమ య్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వాని కి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. విద్యార్థులు,వారు తల్లిదండ్రలు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి కో మాత్రం కలల్లో నిప్పులు పోసుకుంటున్నారు.సూపర్ సిక్స్‌లోని తల్లికి వందనం అమలు చేయడం తో ఇప్పుడు జీర్ణించుకోలేక కడుపు మంటతో నే దీనిపై దుష్ప్రచారం కి దిగారు.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను . ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇటువంటి విమర్శలు మానుకోవాలని హితవుపలికారు.

# అల్పెన్ లిబే తొలి లిక్విడ్ చాకో ఫిల్డ్ పాప్




అల్పెన్ లిబే ఎక్లైర్స్ ను కుటుంబాలు ఎంతో కాలంగా ఇష్టపడుతున్నాయి. దాని సిగ్నేచర్ సమృద్ధి, లిక్విడ్ చాకొ వంటి సెంటర్ - వినియోగదారులు ప్రేమించి ఆశించే ఆనందం హాల్ మార్క్ భోగలాలసత్వం. ఈ దిగ్గజపు అనుభవం ఆధారంగా, అల్పెన్ లిబే ఇప్పుడు చాకొ వంటి లిక్విడ్ ఫిల్లింగ్ తో భారతదేశపు మొదటి లాలీపాప్ - అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ విడుదల చేసి సరికొత్త రూపంలో అదే చాకొ వంటి ఆనందాన్ని తెచ్చింది.రూ.5కి, ఎక్లైర్స్ పాప్ ప్రీమియం ఇంద్రియాల అనుభవం అందిస్తుంది - సమృద్ధియైన, సెంటర్ లో ప్రవహించే చాకొ వంటి దానితో ప్రసిద్ధి చెందిన నమిలే కారామెల్ ఎక్స్ టీరియర్ ను కలిపింది. ఇది ఏ సమయంలోనైనా తమ కోరికలను సంతృప్తిపరచుకోవాలని కోరుకునే యువత, యుక్త వయస్కుల వారి కోసం సౌకర్యవంతంగా, ప్రయాణిస్తూనే నమలదగిన రూపంలో, రూపొందించబడింది. మీరు దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తున్నా లేదా ఆ ఒక్క, ఆనందకరమైన బైట్ ను ఎంచుకున్నా, ఎక్లైర్స్ పాప్ రోజూవారీ చిరుతిండిని స్వచ్ఛమైన చాకొ వంటిది ఆనందంగా మారుస్తుంది. "అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ తో, అత్యంతగా ఇష్టపడిన అనుభవాన్ని కొత్త, సౌకర్యవంతమైన రూపంలోకి విస్తరించడమే మా లక్ష్యం. ఎక్లైర్స్ చాకొ వంటిది సెంటర్ ను ఎంత లోతుగా ప్రేమించారో మాకు తెలుసు. ఈ ఉత్పత్తి అన్ని విధాల ఆ లాలసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. యువత, యుక్త వయస్సుకల వారు సమృద్ధియైన, మరింత లీనమయ్యే ట్రీట్స్ ను రోజూవారీ రూపాల్లో కూడా కోరుకుంటున్నారు %-% ఎక్లైర్స్ పాప్ అక్షరాలా అది మాత్రమే. ఇది ఒంపు తిరిగినది కాదు, వారు ఇప్పటికే ఆనందిస్తున్న దానికి సహజమైన అభివృద్ధి," అని గుంజన్ ఖేతన్, డైరెక్టర్ మార్కెటింగ్, పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా అన్నారు.

## రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆలౌట్..

# సఫారీలను ఊరిస్తున్న లక్ష్యం!



తొలి రోజు నుంచి ఊహించని మలుపులతో ఆసక్తి రేపుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ క్లైమాక్స్‌కు చేరింది. రెండు రోజులుగా ఆధిపత్యం చేతలు మారుతూ వచ్చిన పోరులో విజేత ఎవరో తేలిపోనుంది. తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల ఆధిక్యం సాధించిన ఆస్ట్రేలియా.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్‌తో మ్యాచ్‌పై పట్టు బిగించింది. సఫారీ పేసర్లు కబిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల ధాటికి ప్రధాన బ్యాటర్లు పెవిలియన్ చేరినా.. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43), మిచెల్ స్టార్క్(58 నాటౌట్)ల అసమాన పోరాటంతో జట్టును ఆదుకున్నారు. సఫారీ పేసర్లకు ఎదురొడ్డిన ఈ జోడీ రెండో పట్టుదలగా ఆడింది. మూడో రోజు లియన్(2)ను రబడ ఔట్ చేశాక హేజిల్‌వుడ్(17) జతగా స్టార్క్ ప్రత్యర్థి బౌలర్లను విసిగించాడు. అజేయ అర్ధ శతకం బాదిన ఈ స్పీడ్‌స్టర్ పదో వికెట్‌కు 59 రన్స్ రాబట్టాడు. మరికాసేపట్లో లంచ్ అనగా ఈ ద్వయాన్ని.. మర్క్‌రమ్ విడదీశాడు. దాంతో, 207 వద్ద కంగారూ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. తొలిసారి ఐసీసీ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న దక్షిణాఫ్రికాకు విజయం కోసం 282 పరుగులు అవసరం. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద సఫారీ బ్యాటర్లు నింపాదిగా ఆడితే టెస్టు గదను ముద్దాడడం సాధ్యమేనంటున్నారు విశ్లేషకులు.

**రబడ, ఎంగిడి జోరుతో..**

సెషన్ సెషన్‌కు ఆధిపత్యం మారతూ వస్తున్న ఫైనల్లో రెండో రోజు టీ సెషన్ తర్వాత దక్షిణాఫ్రికా పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 138 ఆలౌటైన సఫారీ టీమ్.. అనంతరం బౌలర్ల విజృంభణతో ఆసీస్‌ను ఆలౌట్ అంచున నిలిపింది. పేస్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద కగిసో రబడ(2-15), లుంగి ఎంగిడి(3-35)లు కంగారూ బ్యాటర్లకు దడ పుట్టించారు. రబడ(4-59) ప్రత్యర్థిని ఆదిలోనే దెబ్బకొట్టాడు. డేంజరస్ ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0)లను ఔట్ చేసి కంగారూలకు షాకిచ్చాడు. ఆ తర్వాత లుంగి ఎంగిడి(3-38) తన మ్యాజిక్ చూపిస్తూ స్టీవ్ స్మిత్(13)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. కాసేపటికే మల్డర్ సూపర్ బాల్‌తో ట్రావిస్ హెడ్()ను బౌల్డ్ చేయగా..64కే ఐదో వికెట్ పడింది. వరుసగా వికెట్లు పడుతున్న జట్టును ఆదుకుంటాడనుకున్న కమిన్స్(6)ను ఎంగిడి బౌల్డ్ చేసి వాళ్ల కష్టాలను మరింత పెంచాడు. ఈ ఇద్దరి విజృంభణతో కమిన్స్ సేన ఒకదశలో 73కే ఏడు వికెట్లు కోల్పోయి.. మ్యాచ్‌ను చేజార్చుకునే ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లంతా పెవిలియన్ చేరిన వేళ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43) ఒంటరిపోరాటం చేశాడు. మిచెల్ స్టార్క్(58 నాటౌట్)తో కలిసి జట్టును ఆదుకున్నాడు. కంగారూ జట్టు ఆధిక్యాన్ని 200కు పెంచిన క్యారీని రబడ ఔట్ చేసి 8వ వికెట్ అందించాడు. చివరి రెండు వికెట్లకు ఎక్కువ సమయం పట్టదని అనుకున్నారంతా. కానీ, స్టార్క్ అసమాన పోరాటంతో ఆకట్టుకున్నాడు. లియాన్(2) సైతం వికెట్‌ను కాపాడుకోగా ఆసీస్ ఆలౌట్ ప్రమాదం తప్పించుకుంది. ఓవర్‌నైట్ స్కోర్ 144-8తో మూడో రోజు బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను తొలి సెషన్ మొదలైన కాసేపటికే నాథన్ లియాన్(2)ను రబడ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత హేజిల్‌వుడ్(17)తో కలిసి మిచెల్ స్టార్క్(58 నాటౌట్) జట్టు స్కోర్ 230 దాటించాడు. సఫారీ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ.. బౌండరీలతో అలరించిన ఈ స్పీడ్‌స్టర్ అర్ధ శతకంతో ఆసీస్ ఆధిక్యాన్ని 280కి పెంచాడు. జిడ్డులా క్రీజును అంటుకుపోయిన ఈ ద్వయాన్ని మర్క్‌రమ్ విడదీయడంతో 207 వద్ద కమిన్స్ సేన ఇన్నింగ్స్ ముగిసింది.

### న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్..
### ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్!



ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు వచ్చే ఏడాది ఆరంభంలో స్వదేశంలో కీలక సిరీస్‌లు ఆడనుంది. జనవరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఎనిమిది మ్యాచ్‌ల సిరీస్ కోసం కివీస్ రానున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వేదికలను ఖరారు చేసింది. శుక్రవారం చూచాయగా 8 స్టేడియాలను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇందులో ఉప్పల్ స్టేడియం కూడా ఉండడం హైదరాబాద్‌లోని అభిమానులకు తీపికబురులాంటిదే. న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అన్నీ వైట్‌బాల్ మ్యాచ్‌లే కావడంతో ముందస్తుగానే వేదికలను ఖరారు చేసింది భారత బోర్డు. హైదరాబాద్ జైపూర్, మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్, గువాహటి, త్రివేంద్రం, నాగ్‌పూర్ వేదికగా మ్యాచ్‌లు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. జూన్ 14 శనివారం జరుగబోయే బీసీసీఐ సమావేశంలో వేదికలు, మ్యాచ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

**రెండు టెస్టుల సిరీస్**

కివీస్‌తో సిరీస్ అనంతరం అక్టోబర్‌లో వెస్టిండీస్, టీమిండియాల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది. ఆ వెంటనే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో వైట్ బాల్ సిరీస్ ఉంటుంది. ఈమధ్యే విండీస్, సఫారీ సిరీస్ వేదికలను మార్చిన విషయం తెలిసిందే. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో పిచ్, ఔట్ ఫీల్డ్ మరమ్మతుల నేపథ్యంలో వెస్టిండీస్‌తో టెస్టులను అహ్మదాబాద్, ఢిల్లీలో జరపాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులకు ఈడెన్ గార్డెన్స్, గువాహటి వేదిక కానుండగా.. మూడు వన్డేలను రాంచీ, రాయ్‌పూర్, వైజాగ్‌లో నిర్వహించనున్నారు.

## స్పోర్ట్స్

### ఫ్యామిలీ ఎమర్జెన్సీ..
### భారత్‌కు తిరిగొచ్చిన గౌతం గంభీర్



భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ మరో వారం రోజులలో ఆరంభం కానుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. ఇప్పటికే ఇంగ్లండ్‌పై అడుగుపెట్టిన భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. నేటి నుంచి భారత సీనియర్ టీమ్-ఇండియా 'ఎ' జట్ల మధ్య వార్మాప్ మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో భారత జట్టుకు భారీ షాక్ తగిలింది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా తిరిగి భారత్‌కు వచ్చేసినట్లు తెలుస్తోంది. రెవ్‌స్పోర్ట్స్ రిపోర్ట్ ప్రకారం.. గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లుగా సమాచారం. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని, ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లుగా సదరు రిపోర్ట్ పేర్కొంది. ఈ క్రమంలోనే గంభీర్ హుటాహుటిన స్వదేశానికి వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే గంభీర్ తిరిగి ఎప్పుడు ఇంగ్లండ్‌కు వెళ్తాడన్నది ఇంకా క్లారిటీ లేదు. తొలి టెస్టుకు ప్రారంభానికి ముందే జట్టుతో గంభీర్ తిరిగి కలిసే అవకాశముంది. కాగా వైట్‌బాల్ సిరీస్‌లలో కోచ్‌గా విజయవంతమైన గౌతీ.. టెస్టుల్లో మాత్రం ఇప్పటివరకు ఇంకా తన మార్క్‌ను చూపించలేకపోయాడు. అతడి నేతృత్వంలో భారత జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘోర పరాభావాలను మూటకట్టుకుంది. దీంతో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్ గంభీర్‌కు చాలా కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి స్టార్ ఆటగాళ్లు లేని యువ భారత జట్టు ఇంగ్లండ్ గడ్డపై ఎలా రాణిస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భారత కొత్త టెస్టు జట్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ ఎంపికైన సంగతి తెలిసిందే.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143